విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.28.02.2018.

# ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్డు ట్రాఫిక్ ఎడ్యుకేషన్ ముగింపు కార్యక్రమం

ది.26.02.2018 నుండి 28.02.2018 వరకు మూడు రోజుల పాటు విజయవాడ పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ (ఐ.ఆర్.టి.ఇ) వారిచే రోడ్డు ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ వర్కుషాపునందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లా పోలీస్ అధికారులతో పాటు ఆర్ అండ్ బి, ఎమ్.వి.ఐ, ఆర్.టి.సి, ఎన్.హెచ్.ఎ.ఐ, హైవే ఇంజనీర్స్, వి.యమ్.సి, డి.ఇ.పి.ఆర్, ఎ.ఇ.పి.ఆర్, ఆప్ట్రోనిక్స్ అధికారులు పాల్గొననున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మరియు రోడ్ క్రాష్ దర్యాప్తు యొక్క అన్ని విభాగాలలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రాక్టికల్ అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐ.ఆర్.టి.ఇ యొక్క మూడు రోజుల శిక్షణ ఐ.ఆర్.టి.ఇ 1996లో మరియు 2001లో రెండు జాతీయ రిపబ్లిక్ డే విభాగంలో పాల్గొనడం ద్వారా భారత ప్రభుత్వం చేత పున:స్థాపించబడింది.

ఈ మూడు రోజుల కార్యక్రమంలో డా॥ రాహిత్ బలూజా, అరుషి బలూజా, గైనేశ్వర్, ప్రసాద రావు, అనిల్ దిక్సిట్ వారి అధ్యాపక సభ్యులతో కలిసి మూడు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.ఆర్.టి.ఇ యొక్క ట్రాఫిక్ ఇంజనీర్లు నిర్వహించి ప్రాధమిక అధ్యయనం తర్వాత ఆ ం ధ్ర ప్ర దే శ్ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల అవసరాలపై శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియచేయడం జరిగింది.

ఈ సందర్భంగా మూడు రోజుల పాటు వర్క్‌షాపులో శిక్షణ పొందిన అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ వారు లీగల్‌గా తీసుకొను చర్యల గురించి పూర్తిగా తెలుసుకున్నామని, ఈ కోర్సు చాలా ఉపయోగకరంగా ఉందని, ప్రతి జంక్షన్‌లో మరియు రోడ్డుపై జీబ్రాలైన్‌లను సిగ్నల్స్‌ను ప్రజలు వాటిని గమనించి వాటికనుగుణంగా నడుచుకోవాలని, విజయవాడ నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారు రోడ్డు సేఫ్టి వాహనాలను నియమించడం జరిగిందని. విజయవాడ నగరాన్ని ప్రమాద రహిత నగరంగా తీర్చిదిద్దడం ప్రదానలక్ష్యంఅని, 2016 సవంత్సరంతో పోల్చుకుంటే 2017వ సవంత్సరం రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2018వ సవంత్సరం కూడా 50 శాతం రోడ్డు ప్రమాదలు జరగకుండా చేయడమే ప్రదాన లక్ష్యంగా పెట్టుకుని ప్రమాదాలు జరగకుండా చూస్తామని, ఒక మనిషి రోడ్డు ప్రమాదంలో చనిపోతే మన ఇంటిలో వ్యక్తిగా భావించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని, ప్రదానంగా రోడ్డు ప్రమాదాలు డ్రైవర్ తప్పిదం వలనే జరుగుతున్నాయని, రోడ్డు ఇంజనీరింగ్ వ్యవస్థ సక్రమంగా రోడ్డును ఉండేటట్టు చూచుటవలన రోడ్డు ప్రమాదాలు జరగవని ఇక్కడకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లా పోలీస్ అధికారులతో పాటు ఆర్ అండ్ బి, ఎమ్.వి.ఐ, ఆర్.టి.సి, ఎన్.హెచ్.ఎ.ఐ, హైవే ఇంజనీర్స్, వి.యమ్.సి, డి.ఇ.పి.ఆర్, ఎ.ఇ.పి.ఆర్, ఆప్ట్రోనిక్స్ అధికారులు చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా మూడు రోజుల వర్క్‌షాపులో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌లను విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారి చేతుల మీదగా ప్రదానం చేయడం జరిగింది.

-- xx --